
క్లుప్తంగా

అమ్మవారికి పంచామృతాభిషేకాలు


అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మ నేతృత్వంలో ఆదివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక రోజు కావడంతో ప్రతీ వారం అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరుకుమార్ నేతృత్వంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

సీతా,రామలక్ష్మణుల విగ్రహాల ఊరేగింపు


విగ్రహాల ఊరేగింపులో భక్తులు

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి గ్రామ రామాలయంలో సోమవారం ప్రతిష్ఠించనున్న సీతా,రామ,లక్ష్మణుల విగ్రహాలను ఆదివారం ఉద యం ఆలయ కమిటీ సభ్యులు మేళ, తాళాలు,కోలాటాల మధ్య ఊరేగించారు. గతంలో ఈ మందిరంలో సీతా,రామ,లక్ష్మణుల చిత్రపటాలు ఉండేవి. వాటి స్థానంలో విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ ముహూర్తానికే ఇక్కడ సీతా, రామ,లక్ష్మణుల విగ్రహాలను ప్రతిష్ఠిస్తామని కమిటీ సభ్యులు చెప్పారు. రామాలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహిస్తామని చెప్పారు.

కాషాయ జెండాలు, ప్రమిదల పంపిణీ


అక్షతలు, కాషాయ జెండాలు, ప్రమిదలను పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవాసమితి సభ్యులు

బొండపల్లి: అయోధ్య రామాలయంలో సోమ వారం బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించనున్న నేపథ్యంలో కొవ్వాడపేటలో సత్యసాయి సేవాసమితి సభ్యులు ఆదివారం ఇంటింటికీ అయోధ్య అక్షతలు, కాషాయ జెండాలు, మట్టి ప్రమిదలు పంపిణీ చేశారు. ప్రతీ ఇంటిపై జై శ్రీరామ్ పేరుతో ఉన్న కాషాయ జెండాలు కట్టాలని కోరారు. సోమ వారం మధ్యాహ్నం ప్రతీ ఇంటిలో దీపాలు వెలిగించి, పూజలు చేయాలని సూచించారు.

28న కోమటిపల్లిలో ఆసరా సంబరాలు


సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: కోమటిపల్లి రైల్వే గేటు సమీపంలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో ఈనెల 28న మండల స్థాయి వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. సభా స్థలాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లోని డ్వాక్రా సంఘాల్లోని 10 వేల మందికి పైగా సభ్యులు ఈ సంబరాలకు హాజరవుతారని చెప్పారు. వారందరికీ రవాణా, భోజన సౌకర్యం కల్పించాలని, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి,వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడును ఆదేశించారు. సభావేదిక ఏర్పాట్లు, స్థలం చదును చేయించే బాధ్యతలు వింధ్యవాసి సర్పంచ్ రంభ చంద్రశేఖర్,వి.కృష్ణాపురం ఉప సర్పంచ్ తిరుపతికి అప్పగించారు.

గడ్డివాము దగ్ధం

జామి: మండలంలోని ఆర్.బి.పురం గ్రామంలో ఎర్రతాత కల్లంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆదివారం గడ్డివాము దగ్ధం అయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిన సిగరెట్టు పడేయడంతో గడ్డి వాముకు మంటలు వ్యాపించాయి. ఎస్.కోట అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

భీమిలి బహిరంగ సభకు తరలిరండి

- ఈనెల 27న భీమిలిలో సీఎం జగన్ బహిరంగ సభ
- సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలి: ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, అప్పలనరసయ్య


కొత్తవలస: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: ఎన్నికల శంఖారావం పూరించడంలో భాగంగా ఈనెల 27న విశాఖపట్నం జిల్లా భీమిలిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు.ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గరపడిందని, మన ప్రాంతం నుంచే సీఎం జగన్ ఎన్నికల శంఖారావం పూరించను న్నారని చెప్పారు. ఈసభకు నియోజకవర్గ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. అవినీతి రహిత, సంక్షేమపాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం పూర్తి చేసిన ఏకైక పార్టీ మనదేనని, ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.గత టీడీపీ పాలనకు ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలనకు మధ్య తేడాలను ప్రతీ కార్యకర్త గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి కట్టుగా పని చేస్తే నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ మళ్లీ అఖండ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఎల్.కోట, జామి, వేపాడ జెడ్పీటీసీలు తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు, సేనాపతి అప్పారావు, ఎల్.కోట,జామి ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు, సబ్బవరపు అరుణ, కొత్తవలస వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ ముాకల కస్తూరి, కొత్తవలస, ఎల్.కోట, జామి, వేపాడ మండలాల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, గుమ్మడి సత్యనారాయణ, గొర్లె రవికుమార్, ముమ్మలూరి జగన్నాథం, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.రెహమాన్, పీఏసీఎస్ అధ్యక్షుడు గొర పల్లి శివ, అయిదు మండలాల జేసీఎస్ ఇన్‌చార్జిలు,యూత్ ప్రెసి డెంట్‌లు, పార్టీ సీనియర్ నాయకులు కూరాకుల సూర్యారావు,పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.


దత్తిరాజేరు: పార్టీ మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

దత్తిరాజేరు: రానున్న ఎన్నికల్లో మళ్లీ పార్టీ గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేద్దామని వైఎస్సార్ సీపీ శ్రేణులకు గజపతినగరం ఎమ్మె ల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని జేసీఎ స్ కన్వీనర్ ఫణీంద్రుడు నివాసం వద్ద ఆదివారం మండల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో నిర్వహించనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వంపై టీడీపీ, జనసేన చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని గ్రామాల్లో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు అందలేదని వాటిని మంత్రులతో మాట్లాడి బిల్లులు చేయించాలని పలువు రు సర్పంచ్‌లు ఎమ్మెల్యేను కోరారు. పైసా పెండింగు లేకుండా ఫిబ్రవరి మొదటి వారంలో బిల్లులు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, పలు గ్రామాల ఎంపిటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

జామి: కుమరాం గ్రామంలోని ఆర్తి కన్వెన్షన్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎస్.కోట, గజపతినగరం ఎమ్మెల్యే లు కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నామినేటడ్ పదవుల్లో ఉన్నవారు హాజరుకావాలని కోరారు. వైఎస్సార్ చేయూత,ఆసరా సంబరాలు నిర్వహణతో పాటు ఈనెల 25న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి భీమిలి పర్యటన విజయవంతం చేయడంపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. అలాగే వైఎస్సార్‌సీపీ మండల కమిటీ,యువజన విభాగం నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

వేపాడలో...

వేపాడ: మండల వైఎస్సార్‌సీపీ సమావేశం మండల కేంద్రంలోని చెరుకు కాటా వద్ద సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగన్నాథం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఘనంగా గ్రామదేవతల తీర్థం


కొత్తవలస: రాజుపాత్రునిపాలెంలో అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు


వేపాడ: ఆతవలో పూజలందుకుంటున్న వేమాలమ్మ తల్లి

కొత్తవలస: మండలంలోని రాజుపాత్రునిపాలెం గ్రామంలో రావాలమ్మ తల్లి తీర్థం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పూలజ్యోతిని, చెక్క గుర్రాలను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళల కోలాటం, పలురకాల జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

అరిగిపాలెం, ఆతవలో..

వేపాడ: మండలంలోని అరిగిపాలెంలో గ్రామదేవత చుక్కమాంబ, ఆతవలో వేమాలమ్మ తీర్థం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవార్లకు ఆయా గ్రామా ల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థం నేపథ్యంలో నిర్వాహకులు పలుసాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

జామి: మండలంలోని అలమండ, జె.డి.వలస 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్‌శాఖ ఏఈ దేముడు బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో అలమండ సంత, జె.డి. వలస, కిర్ల, ఆర్.బి.పురం, గొడికొమ్ము గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

డిప్యూటీ కలెక్టర్ మాటా మంతీ...


గ్రంథాలయంలో యువతతో మాట్లాడుతున్న పాడేరు డిప్యూటీ కలెక్టర్ వి.వి.ఎస్.శర్మ

శృంగవరపుకోట: పట్టణానికి చెందిన వి.వి.ఎస్.శర్మ ప్రస్తుతం పాడేరు డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆదివారం పట్టణానికి వచ్చిన ఆయన స్థానిక శాఖాగ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న లైబ్రేరియన్ డి.శ్రీధర్‌ను అభినందించారు. అనంతరం గ్రంథాలయానికి నిత్యం వస్తూ గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతీ,యువకులతో మాటామంతీ నిర్వహించారు. గ్రూప్స్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ఏయే అంశాలను చదవాలి, ఎలా చదవాలి, ఏ అంశాలపై ఎంత శ్రద్ధ చూపాలి, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తాను స్థానిక గ్రంథాలయంలో నెలల తరబడి చేసిన సాధనను గుర్తు చేసుకున్నారు. మంచి ఫలితాలు సాధించి ఎస్.కోటకు పేరు తీసుకురావాలని యువతకు సూచించారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విజయనగరం ఫూల్‌బాగ్: మానవాళి విముక్తికి మార్గం చూపిన మహానేత లెనిన్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకర్రావు పిలుపునిచ్చారు. లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వద్ద ఆదివారం నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'ఆసరా'కు సర్వం సిద్ధం


శృంగవరపుకోట: ఎస్.కోటలో సమావేశమైన డ్వాక్రా సంఘ సభ్యులు


బొండపల్లి: బి.రాజేరులో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న వీఓఏలు

శృంగవరపుకోట: స్వయం సహాయ సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా నాలుగో విడత రుణమాఫీ నిధులు జమచేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. 2019 ఏప్రిల్ 11నాటికి డ్వాక్రా మహిళలకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే మూడు విడతలుగా నిధులు విడుదల చేశారు. ఈనెల23న నాలుగో విడత నిధులు విడుదల చేయనున్నారు. డ్వాక్రా సంఘాలకు నాలుగో విడతలో ఎంతమొత్తం డబ్బులు జమకానున్నాయన్న అంశంపై గత రెండు రోజులుగా గ్రామాల్లో వైఎస్సార్ క్రాంతిపథం ఉద్యోగులు అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని 44 గ్రామాల్లో 1,312 సంఘాల్లోని 14,255 సభ్యుల ఇళ్లకు వీఓఏలు, వలంటీర్లు, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు వెళ్లి ఆసరా నాలుగో విడతపై వివరించారు. సంఘాలకు వచ్చిన మొత్తాలను వారి వ్యక్తిగత ఖాతాలకు మళ్లించేలా తీర్మానాలు చేస్తున్నారు. అలాగే జీవనోపాధులపై అవగాహన కల్పిస్తున్నారు.

ఆసరా సంబరాలను విజయవంతం చేయండి

బొండపల్లి: డ్వాక్రా సంఘాలకు రుణమాఫీలో భాగంగా వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 23న విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో ఫిబ్రవరి-4న మండలస్థాయిలో నిర్వహించనున్న సంబ రాలకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వెలుగు వీఓఏలు ఆదివారం కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆసరా నిధుల జమ, సంబరాలపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. వెలుగు ఏపీఎం కె.సులోచనాదేవి, సీసీలు పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేయండి


వైఎస్సార్‌సీపీ మండల నూతన కమిటీ సభ్యులలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

బొండపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నూతనంగా నియమితులైన వైఎస్సార్‌సీపీ మండల కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. గొట్లాంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల కమిటీకి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కీలకంగా ఉన్నవారిని గుర్తించి పార్టీ పగ్గాలను కేంద్ర కమిటీ అప్పగించిందని, పార్టీ అధిష్ఠానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణమూర్తి రాజు(సురేష్‌బాబు), ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.ప్రభుజీరాజు, నాయకులు బొద్దల చిన్నంనాయుడు, మహంతి రమణ, మీసాల తులసీరాం, గొట్టిముక్కల శివరామరాజువర్మ, బోడసింగి జగదీశ్వరావు, గొండేల ఈశ్వరరావు పాల్గొన్నారు.

కుళాయిల పనులకు భూమిపూజ


ఇంటింట కుళాయిల పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ దేవి, ఎంపీపీ శ్రీనివాసరావు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనులకు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆ గ్రామ సర్పంచ్ కొట్యాడ దేవితో కలిసి ఆదివారం భూమి పూజచేశారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మంజూరు చేసిన రూ.40 లక్షలతో గ్రామంలో కుళాయిల పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మండలంలోని ఇప్పటికే పలు గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. మాజీ సర్పంచ్ కొట్యాడ జగస్, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ యర్రా శ్రీనివాసరావు, నాయకులు కరెడ్ల దేముడు, కొట్యాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో గజపతినగరం హైస్కూల్ పూర్వవిద్యార్థులు (1990-91బ్యాచ్)

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91వ సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మే ళనం పేరిట అదే పాఠశాలలో ఆదివారం కలుసుకున్నారు. వేర్వేరు ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా మూ డు దశాబ్దాల తర్వాత కలుసుకోవడంతో పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం అప్పటిలో వారికి పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు.

అన్ని వర్గాలకు మేలు చేశాం...

- టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే అప్పలనరసయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: రాష్ట్రంలో కుల,మతాలు,పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందని, అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గొట్లాం గ్రామంలోని సత్యఫంక్షన్ హాల్‌లో మండలస్థాయి వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27న భీమిలిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర వైఎస్సార్‌సీపీ నా యకులతో ఎన్నికల శంఖారావ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈసభకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గృహ సారథులు, వలం టీర్లు,నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, డైరెక్టర్లు, నాయకులు హాజరు కావాలని కోరారు. అలాగే వచ్చే నెల 4న వైఎస్సార్ అసరా సంబరాలను మండల సముదాయం వద్ద నిర్వహించనున్నామని, ఈ సంబరాలకు 10 వేల మంది డ్వాక్రా సంఘాల సభ్యులు హాజరయ్యేలా చూడాలని కోరారు. అలాగే వైఎస్సార్ చేయూత లబ్ధిదారులు మండ లంలో 4,500 మంది ఉన్నారని, వారందరితో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈమూడు సమావేశాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకు డిపై ఉందన్నారు.

దాచుకోవడం... దోచుకోవడమే గత ప్రభుత్వ నినాదం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దాచుకోవడం, దోచుకోవడమే విధానంగా పాలన సాగిందని, ప్రజలకు ఒరిగింది ఏమి లేదని ఎమ్మెల్యే అప్పలనరసయ్య గుర్తు చేశారు. టీడీపీ పాలనలో ఆ పా ర్టీ నాయకులు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. చంద్రబాబు కంటే పెద్ద మోసగాడు మాజీ ఎమ్మెల్యే కె.ఏ.నాయుడు అని, వారు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణమూర్తిరాజు(సురేష్‌బాబు), ఎంపీపీ చల్లా చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభుజీరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీలు మీసాల సరోజిని, గొండేల ఈశ్వరరావు, నాయకులు బండారు బంగారం, ఈదుబిల్లి కృష్ణ, మీసాల తులసీరాం, మహంతి రమణ, బోడసింగి జగదీశ్వరరావు, గొట్టిముక్కల శివరామరాజు వర్మ, పల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక


నియోజకవర్గస్థాయి మహిళ క్రికెట్ పోటీలకు ఎంపికైన షికారుగంజి జట్టు

దత్తిరాజేరు: మండల స్థాయి 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు ముగిశాయిని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆదివారం తెలిపారు.మహిళల క్రికెట్ పోటీల్లో షికారుగంజి, పురుషుల క్రికెట్‌లో టి.భూర్జవలస జట్లు విజేతలుగా నిలిచి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని చెప్పారు. విజేతలను సర్పంచ్ క్రాంతికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను తదితరులు అభినందించారు.


నియోజకవర్గస్థాయి పురుషుల క్రికెట్ పోటీలకు ఎంపికైన టి.భూర్జవలస జట్టు